క్లుప్తంగా

ఆలయ భూమి కౌలు వేలం

చిలుకూరు : మండలంలోని బేతవోలు గ్రామంలో గల శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ భూమి 20 ఎకరాల కౌలు వేలం పాటను శుక్రవారం ఆలయ ఆవరణలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహించారు. నలుగురు రైతులు రూ.25 వేలు డిపాజిట్ నగదు చెల్లించి వేలం పాటలో పాల్గొనగా రైతు వట్టికూటి నాగయ్య రూ. 7.05 లక్షలకు వేలం పాటను దక్కించుకున్నాడు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్‌ఐ సురభి రాంబాబు గౌడ్ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ మృత్యుంజయ శాస్త్రి, ఆలయ పూజారి నాగేంద్ర బాబు, ఆయల అభివృద్ధి కమిటీ, నిర్మాణ కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో లోవోల్టేజీ సమస్య పరిష్కారం

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెంలో 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో లోవోల్టేజీ సమస్య తీరుతుందని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ చాంద్‌మియా పేర్కొన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో కీతవారిగూడెంలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు, విద్యుత్, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడి ఎన్నిక

మునగాల : మండలంలోని నారాయణగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా పార్టీ సీనియర్ నాయకుడు అన్నెం గోపాల్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్రస్తుతం నారాయణగూడెం గ్రామ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్న సారెడ్డి నరేందర్‌రెడ్డిని తప్పించి నూతన అధ్యక్షుడిగా గోపాల్‌రెడ్డిని ఎన్నుకున్నారు. అనంతరం గోపాల్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి పార్టీ కండువా కప్పి అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నిర్ధారణ క్యాంపు

గరిడేపల్లి : క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని మండల వైద్యాధికారి నరేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో క్షయ వ్యాధి నిర్ధారణ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఎస్.అంజయ్య, ఎల్‌టీ ఉపేందర్, ఏఎన్‌ఎంలు కవిత, అంజలి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మునగాల : సీజనల్ వ్యాధుల పట్ల వైద్యారోగ్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండి నివారణ చర్యలు చేపట్టాలని మండల తహసీల్దార్ బుసిరెడ్డి రామకృష్ణారెడ్డి కోరారు. శుక్రవారం మునగాల తహసీల్దార్ కార్యాలయంలో వైద్యారోగ్య శాఖ సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, ఎంపీఓ నరేష్, మునగాల, రేపాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ రవీందర్, డాక్టర్ వినయ్‌కుమార్, మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

మునగాల : మండలంలోని ముకుందాపురం శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో శుక్రవారం ఓ అనాథ వృద్ధుడు అనారోగ్యానికి గురై మృతి చెందగా ఆశ్రమ నిర్వాహకులు అంత్యక్రియలు నిర్వహించారు. మేళ్లచెరువు మండల కేంద్రంలో గల శివాలయం వద్ద ఆరునెలల క్రితం నిస్సహాయ స్థితిలో ఉన్న 80 ఏళ్ల అనాథ వృద్ధుడిని చూసి చలించిన ఆనాటి మేళ్లచెరువు ఎస్‌ఐ పచ్చిపాల పరమేష్ మేళ్లచెరువుకు చెందిన ఏ.డానియల్, ఎస్.చందర్‌రావు సహకారంతో ముకుందాపురం శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో చేర్పింపిచినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ తెలిపారు. గత వారం రోజులుగా తీవ్ర అస్వస్థతకు గురైన వృద్ధుడు చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. వృద్ధుడికి నా అనే వారు ఎవరూ లేకపోవడంతో తానే అంత్యక్రియలు నిర్వహించినట్లు తెలిపారు.

ఆపరేషన్ కగార్ ఆపాలని 23న రాజ్‌భవన్ ముట్టడి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

చిలుకూరు : ఆపరేషన్ కగార్‌ను ఆపాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23వ తేదీన ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టబోయే చలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు కోరారు. శుక్రవారం చిలుకూరులోని సీపీఐ కార్యాలయంలో చలో రాజ్‌భవన్ ముట్టడి పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక గిరిజనులను, మావోయిస్టులను హతమారుస్తోందని మండిపడ్డారు. ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు అనంతుల రాము, బాలేబోయిన మహేష్, మాధవరపు చిన వెంకటి, షేక్ నాగుల్, కాంపాటి రంజిత్ కుమార్, అశోక్ కుమార్, వినోద్, అజయ్, ఖాజా పాల్గొన్నారు.

రోడ్డుపైకి గేదెలు.. తరచూ ప్రమాదాలు

చిలుకూరు : కోదాడ– జడ్చర్ల జాతీయ రహదారిపైకి చిలుకూరు మండల పరిధిలో గేదెలు వస్తుండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వానాకాలం సీజన్ ఇంకా ప్రారంభం కాకపోవడంతో రైతులు గేదెలును మేత కోసం పొలాలకు వదులుతున్నారు. దీంతో గేదెలు రోడ్లపైకి వస్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ద్విచక్ర వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే గేదెలను ఢీకొని అనేకమంది వాహనదారులు గాయాలపాలయ్యారు. లారీలు ఢీకొని గేదెలు కూడా మృతి చెందిన ఘటనలు ఉన్నాయి. ప్రధానంగా చిలుకూరులో డివైడర్ల మధ్య గల పచ్చిగడ్డి మేసేందుకు గేదెలు వస్తున్నాయి. రాత్రి సమయంలో వాహనాలు దగ్గరకు వచ్చే వరకు గేదెలు కనిపించక వాటిని తప్పించబోయి ప్రమాదాల బారిన పడుతున్నారు. గేదెలను మేత కోసం వదలొద్దని, దగ్గర ఉండి మేపుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. గేదెలను పొలాలకు వదిలితే అవి రోడ్లపైకి వస్తే రైతులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.



చిలుకూరు మండల కేంద్రంలో జాతీయ రహదారిపై డివైడర్‌పై గడ్డి మేస్తున్న గేదెలు

డబుల్ లైన్ రోడ్డేస్తూ.. చేతిపంపులను పూడ్చేస్తూ

చిలుకూరు : మండలంలో బేతవోలు డబుల్ రోడ్డు పనుల్లో భాగంగా రోడ్డుకు ఇరుపక్కలా మట్టి పోయడంతో చేతి పంపులు మట్టిలో పూడిపోయాయి. బాటసారులకు, రైతులకు ఈ చేతి పంపులు దాహార్తిని తీర్చుతున్నాయి. కానీ ప్రస్తుతం అవి మట్టిలో కూరుకుపోయి వృథా అవుతున్నాయి. ఈ రోడ్డులో 8 కిలోమీటర్ల పరిధిలో మూడు చేతి పంపులు ఉండగా ఒక చేతి పంపు చుట్టూ మాత్రమే కాంక్రీట్ వేసి పూడిపోకుండా చేశారు. కానీ మిగిలిన రెండు చేతి పంపులను వదిలేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చేతి పంపులు మట్టిలో పూడిపోకుండా తగిన చర్యలు తీసుకొని, వినియోగంలోకి తీసుకురావాలని రైతులు, వాహనదారులు కోరుతున్నారు.



బేతవోలు రోడ్డులో పంట కాలువ వద్ద మట్టిలో పూడిపోయిన చేతిపంపు

రెవెన్యూ సదస్సులు పొడిగించాలని వినతి

నేరేడుచర్ల : భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సులను పొడిగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయనాయుడు కోరారు. ఈమేరకు శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్ సురిగి సైదులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధనుంజయ నాయుడు మాట్లాడుతూ.. కొందరు రైతులు అనారోగ్యం, ఇతర కారణాలతో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకోలేకపోయారని, మరో మూడు రోజుల పాటు గడువు పెంచి దరఖాస్తులు స్వీకరించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మంద సైదమ్మ, బొల్లెద్దు శైలజ, మహ్మద్ ఖాసీం, శంకర్, నాగయ్య, రమేష్, సైదమ్మ, లలిత, బుజ్జమ్మ, జానకిరాములు, సైదా తదితరులు ఉన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



తల్లిదండ్రులకు మొక్కలు అందజేస్తున్న విద్యార్థులు, పక్కన ఎంఈఓ, ఉపాధ్యాయులు

నేరేడుచర్ల : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణరెడ్డి అన్నారు. ప్లాంట్స్ గివింగ్ డే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నేరేడుచర్ల పీఎంశ్రీ జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థుల చేత తల్లిదండ్రులకు మొక్కలు పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు ఉన్నారు.

ధ్యానంతో రుగ్మతలు దూరం



హుజూర్‌నగర్ : వైద్య సిబ్బందితో ధ్యానం చేయిస్తున్న ధ్యాన శిక్షకుడు రామారావు

హుజూర్‌నగర్ : ప్రతిరోజూ ధ్యానం చేయడంతో రుగ్మతలను దూరమవుతాయని ధ్యాన శిక్షకులు ఎం.రామారావు, రామాంజిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలకు ధ్యానంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేణుగోపాల్‌నాయక్, సీహెచ్ఓ పద్మ, నూర్జహాన్, రమేష్, ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

నడిగూడెం : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని యోగా గురువు బజ్జూరి అచ్చిరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని వల్లాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగాపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వి.సత్యనారాయణ, ఉపాధ్యాయులు మధుసూదన్‌రెడ్డి, సుబ్బారావు, శ్రీలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల ఖాతాల్లో రూ.76.14 కోట్లు జమ

హుజూర్‌నగర్ : రైతు భరోసా పథకం కింద ప్రస్తుత వానాకాలం వ్యవసాయ పెట్టుబడి సాయంగా ప్రభుత్వం హుజూర్‌నగర్ డివిజన్‌లోని రైతుల ఖాతాల్లో రూ.76.14 కోట్లు జమ చేసినట్లు ఏడీఏ రవి కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డివిజన్‌లోని ఏడు మండలాల్లోని 76,703 మంది రైతులకు మొత్తం రూ 76,14,25,812 జమ చేసినట్లు ఆయన తెలిపారు.

ఆవిర్భావ వేడుకలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి

మునగాల : వచ్చేనెల 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకునేందుకు కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉండాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకుడు వడ్డేపల్లి కోటేష్ మాదిగ కోరారు. శుక్రవారం రేపాల, జగన్నాథపురం గ్రామాలలోని హరిజన కాలనీలో ఎంఎస్‌పీ మండల శాఖ అధ్యక్షుడు లంజేపల్లి శ్రీను మాదిగ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకొట్ల నాగరాజు, నాయకులు మేరిగ వెంకటేశ్వర్లు, మేరిగ ముత్తయ్య, సొంపంగు రమేష్, లక్ష్మయ్య, వెంపటి వాసు, మహిళలు పాల్గొన్నారు.

తారక్‌నాథ్ సేవలు చిరస్మణీయం



తారక్‌నాథ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్బీఐ ఉద్యోగులు

కోదాడరూరల్ : ఎస్బీఐ బ్యాంకు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి యూనియన్ ఏర్పాటు చేసి వారి పక్షాన పోరాడిన తారక్‌నాథ్ సేవలు చిరస్మణీయమని పలువురు ఉద్యోగులు అన్నారు. ఎస్బీఐ బ్యాంకు ఉద్యోగుల యూనియన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలో తారక్‌నాథ్ చిత్రపటానికి ఉద్యోగులు నివాళులర్పించి మాట్లాడారు. అశోక్‌నగర్‌లోని మానసిక దివ్యాంగుల కేంద్రంలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాగిరెడ్డి, వెంకటరత్నం, చిట్టిబాబు, షరీఫ్, సూర్య, దేవదాసు, శైలజ, సౌజన్య, సాయిశ్రీ, నందనరెడ్డి, పవన్‌శర్మ, ఉమామహేష్, రాము ఉన్నారు.

నరేంద్రమోదీ పాలనలో ఎంతో అభివృద్ధి

- బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి



మాట్లాడుతున్న చల్లా శ్రీలతారెడ్డి

నేరేడుచర్ల : ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనలో దేశంలో ఎంతో అభివృద్ధి జరిగిందని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి, హుజూర్‌నగర్ బీజేపీ సంకల్ప యాత్ర ఇన్‌చార్జి సాధినేని శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నేరేడుచర్లలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన సంకల్ప సభకు వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత రేషన్ బియ్యం పథకం ద్వారా లక్షలాది మంది పేదలకు నాణ్యమైన సన్న బియ్యం చేరుతున్నాయన్నారు. బూత్ స్థాయి నుంచే పార్టీ బలోపేతానికి ప్రతిఒక్క కార్యకర్త కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు చింతకుంట్ల రాజేష్, కొణతం నాగిరెడ్డి, నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, అంజయ్య, ఏమిరెడ్డి శంకర్‌రెడ్డి, కాలం నాగయ్య, జూలూరి అశోక్, నారాయణరెడ్డి, నాగమణి, బబాఆల వెంకటేశ్వర్లు, శోభారెడ్డి, నరేందర్, కిశోర్, మధు,దేవిరెడ్డి నరేందర్‌రెడ్డి, వీరబాబు, విజయరెడ్డి, నాగేశ్వర్‌రావు, పవన్, రాంరెడ్డి, జతగయ్య, హిందూజ,, జగదీష్, సత్యం పాల్గొన్నారు.

ఇళ్ల గ్రౌండింగ్ పూర్తిచేయాలి : కలెక్టర్

సూర్యాపేట : పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన ఇళ్లకు సంబంధించి గ్రౌండింగ్ పూర్తిచేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం సూర్యాపేటలోని తన చాంబర్‌లో హౌసింగ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లకి సంబంధించి పునాది నిర్మాణం, గోడల నిర్మాణం, స్లాబ్, ఇల్లు పూర్తిగా నిర్మాణం పూర్తి అవ్వగానే నాలుగు దశల్లో హౌసింగ్ ఏఈలు ఫొటో కాప్చర్ చేసి హౌసింగ్ పీడీకి రిపోర్ట్ పంపిస్తే ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్‌లో డబ్బులు జమ అవుతాయని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ ధర్మారెడ్డి, హౌసింగ్ డిప్యూటీ డీఈ జబ్బార్, ఏఈలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

సర్జరీ చేసి.. గేదె ప్రాణాలు కాపాడి

కోదాడరూరల్ : గేదె గర్భంలో మృతి చెందిన దూడను సర్జరీ చేసి బయటకు తీసి గేదెకు ప్రాణం పోశాడు కోదాడ ఏరియా పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్య. వివరాలు.. మునగాల మండలం నర్సింహాపురం గ్రామంలో రైతు బొమ్మా హనుమంతరావుకు చెందిన ఏడు నెలలు సూడి నిండిన గేదె మేత మేయకపోవడం, కడుపు ఉబ్బడంతో కోదాడ పశువైద్యశాలకు తీసుకొచ్చాడు. గేదెను పరీక్షించిన డాక్టర్ పెంటయ్య గర్భంలో దూడ కదలికలు లేకపోవడం, గర్భాశయం చిట్లిపోవడం గుర్తించారు. దూడను బయటకు తీస్తేనే గేదె బతుకుతుందని నిర్ధారణకు వచ్చి సాధారణ పద్ధతిలో దూడను బటయకు తీసేందుకు ప్రయత్నించగా గర్భాశయ ద్వారం తెరుచుకోకపోవడంతో సర్జరీ చేసి మృతి చెందిన దూడను, కుళ్లిపోయిన గర్భాశయాన్ని తొలగించి గేదె ప్రాణాన్ని కాపాడాడు. సర్జరీ చేసిన వారిలో కాపుగల్లు పశు వైద్య శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ సురేందర్, సిబ్బంది రాజు, చంద్రకళ, అఖిల్ ఉన్నారు.



గేదెకు సర్జరీ చేస్తున్న డాక్టర్ పెంటయ్య, సిబ్బంది

ఘనంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు



హుజూర్‌నగర్ : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



మఠంపల్లిలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కోదాడరూరల్ : రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలలో ఎర్నేని వెంకటరత్నం బాబు ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రాయపూడి వెంకటనారాయణ ఆధ్వర్యంలో ఎమ్మార్సీలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తాగునీటి గ్లాసులు, స్వీట్లు పంపిణీ చేశారు. రంగా థియేటర్ ఆవరణలో మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్‌పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ ఆధ్వర్యంలో మంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, పార సీతయ్య, బషీర్, కోటేశ్వరరావు, కృష్ణారావు, శ్రీనివాసరావు తదితరులున్నారు.

హుజూర్‌నగర్‌లో..

హుజూర్‌నగర్ : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం హుజూర్‌నగర్‌లో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఏరియా ఆసుపత్రి వద్ద కేక్ కట్ చేశారు. హాస్పిటల్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆసుపత్రిలో బాలింతలకు, జైల్‌లో ఖైదీలకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున్ రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, ఏఎంసీ చైర్‌పర్సన్ డి.రాధిక అరుణ్‌కుమార్, నాయకులు సాముల శివారెడ్డి, జక్కుల మల్లయ్య, ముశం సత్యనారాయణ, బి.రామారావు, నాగేశ్వరరావు, రాజానాయక్, రవినాయక్, సైదులునాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో..

మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలను ఐఎన్‌టీయూసీ బ్లాక్ అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని అనాథ పిల్లల మధ్య నిర్వహించారు. ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య, నాయకులు ముక్కంటి, రామరాజు, మల్లయ్య, శంభయ్య తదితరులు పాల్గొన్నారు.

మంజునాయక్ ఆధ్వర్యంలో..

కాంగ్రెస్ మఠంపల్లి మండల అధ్యక్షుడు భూక్య మంజునాయక్ ఆధ్వర్యంలో పట్టణంలో మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. జె.రామచంద్రయ్య, బాబునాయక్, నవీన్‌నాయక్ పాల్గొన్నారు.

ఉస్మానియా మసీద్‌లో..

హుజూర్‌నగర్ : మంత్రి ఉత్తమ్ జన్మదినం సందర్భంగా పట్టణంలోని ఉస్మానియా మసీద్‌లో కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నాయకులు మన్సూర్ అలీ, ఎస్‌కే సైదా, మజీద్, బిక్కన్, ఖాదర్, రాజా, అలీ బాబా, ఇబ్రహీం, జానీ పాషా తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురంలో..

మండలంలోని గోపాలపురంలో మంత్రి ఉత్తమ్ జన్మదినోత్సవాన్ని ఐఎన్‌టీయూసీ నాయకులు సన్నబియ్యం లబ్ధిదారులతో నిర్వహించారు.

గణపవరం, కూచిపూడిలో..

కోదాడరూరల్ : మండలంలోని గణపవరంలో శుక్రవారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కూచిపూడిలో మాజీ వైస్ ఎంపీపీ మండలపు శేషు ఆధ్వర్యంలో మంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఇర్ల సీతరాంరెడ్డి, మాజీ ఎంపీపీ మల్లెల రాణి, పీఏసీఎస్ చైర్మన్ ఓ.శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరావు, సుమన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, తదితరులు ఉన్నారు.

అనంతగిరిలో..

అనంతగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కొండపల్లి వాసు, బుర్ర పుల్లారెడ్డి, దేగ కొండయ్య, కృష్ణనాయక్, వెంకట్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

చిలుకూరు మండలంలో..

చిలుకూరు : మండల వ్యాప్తంగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగాకేక్ కట్ చేశారు. కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మునగాలలో..

మునగాల : మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, మండల సీనియర్ నాయకులు కాసర్ల కోటేశ్వరరావు, మాతంగి బసవయ్య, ఉప్పుల జానకిరెడ్డి, పనస విజయ్‌కుమార్, నాగరాజు, శ్రీనివాస్ గౌడ్, చంద్రశేఖర్, వెంకట్ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం..

మంత్రి జన్మదినం సందర్భంగా ముకుందాపురం శివారులోని ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మండవ చంద్రయ్య అన్నదానం చేశారు. ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, జ్యోతి, మండవ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

జాన్‌పహాడ్ దర్గాలో పూజలు..

పాలకవీడు : మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం జాన్‌పహాడ్ దర్గాలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. కల్మేట్‌తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పార్టీ మండల కార్యదర్శి మధునాయక్ నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు ఎన్‌వీ.సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్, మాళోతు మోతీలాల్, జ్యోతి, నరసింహారావు, నీమానాయక్, కృష్ణానాయక్, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల : మంత్రి ఉత్తమ్ జన్మదిన వేడుకలను శుక్రవారం నేరేడుచర్లలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. కేక్ కట్ చేశారు. పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు నూకల సందీప్‌రెడ్డి, కొణతం చిన వెంకట్‌రెడ్డి, నాయకులు బచ్చలకూరి ప్రకాశ్, తాళ్ల సురేష్‌రెడ్డి, అలక సరితసైదిరెడ్డి, మచ్చ శ్రీనివాస్, కత్తి శ్రీనివాస్‌రెడ్డి, వల్లంశట్ల రమేష్, నాగయ్య, చిన సీతారాంరెడ్డి తదితరులు ఉన్నారు.

మఠంపల్లిలో..

మఠంపల్లి : మండల కేంద్రంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నాయకులు ఆదూరి కిషోర్‌రెడ్డి, గాదె లూర్థు మారెడ్డి, బచ్చలకూరి బాబు, గాలి చిన్నపు రెడ్డి, గంగసాని ఎల్లారెడ్డి, సైదులు, పిచ్చిరెడ్డి, సక్రియానాయక్, సక్రు, మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం, సిరికొండలో..

నడిగూడెం : నడిగూడెంతో పాటు మోతె మండలం సిరికొండలో శుక్రవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కోదాడ మార్కెట్ చైర్‌పర్సన్ వేపూరి తిరుపతమ్మ, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను, దున్నా శ్రీనివాస్, వేపూరి సుధీర్, గుండు మహీందర్, పార్టీ మోతె మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు శివాలయంలో పూజలు..

మేళ్లచెరువు : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం మేళ్లచెరువులోని శ్రీఇష్ట కామేశ్వరీ సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు.

కొనసాగుతున్న వందరోజుల ప్రణాళిక కార్యక్రమం

నేరేడుచర్ల : మున్సిపాలిటీలో వంద రోజుల ప్రణాళిక కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని 12, 13వ వార్డుల్లో మున్సిపల్ అధికారులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. తడి, పొడి చెత్త వేరు చేయూ విధానం, ఎరువుల తయారీపై పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది, మహిళలు, తదితరులు ఉన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

సంక్షిప్త సమాచారం

ఆపదలో అండగా నిలుద్దాం

కోదాడరూరల్ : ఆపదలో ఉన్న పండ్ల వ్యాపారులకు అండగా నిలుద్దామని పండ్ల వ్యాపారుల సంఘం అధ్యక్షుడు ఎస్‌కె. షమ్మీ అన్నారు. శుక్రవారం పట్టణంలో పండ్ల వ్యాపారస్తుడు బడే బాబు మృతదేహానికి నివాళులర్పించి, అంత్యక్రియల నిమిత్తం కుటుంబసభ్యులకు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, ఇస్మాయిల్, సుభాని, బాబా, సున్ని, శేషు, నరసింహారావు, తదితరులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కోదాడరూరల్ : మండలంలోని గుడిబండకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు కుక్కడపు ఖాజా తల్లి కోటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం నిర్వహించిన చిన్న ఖర్మకు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడారు. మాజీ ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, ముత్తవరపు రమేష్, శెట్టి సురేష్, ఉద్దండు, రవికుమార్, శ్రీను, కోటిరెడ్డి, రఫీ, కిరణ్ ఉన్నారు.

చిన కొండయ్య మృతి బీజేపీకి తీరని లోటు

నడిగూడెం : మండల కేంద్రానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు ముప్పా చిన కొండయ్య (75) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. చిన కొండయ్య మృతదేహానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన కొండయ్య మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. నివాళులర్పించిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు బండారు వీరబాబు, రాష్ట్ర నాయకుడు బొబ్బా భాగ్యరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, కోదాడ నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ, మండల ఉపాధ్యక్షుడు నూకపంగు గుర్వయ్య, మల్లెబోయిన వెంకటేష్, బీరవల్లి గోపాల్‌రెడ్డి ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

గరిడేపల్లి : మండలంలోని సర్వారం గ్రామ పంచాయతీ స్వీపర్‌గా పనిచేస్తున్న బీంపంగి మట్టయ్య భార్య శాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం మృతురాలి కుటుంబానికి గ్రామంలోని శ్రీ మంతులు సర్వారం వాట్సాప్ గ్రూప్ సభ్యులు, యూత్, గ్రామ పెద్దలు కలిసి క్వింటా బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

హుజూర్‌నగర్ : పట్టణంలోని మల్లన్న నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం పట్టణానికి చెందిన ఊరె వెంకయ్య దంపతులు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. అన్ని తరగతులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సాముల వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, అనిత, వాసవి క్లబ్, వనిత క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు రూ. 5 వేల విరాళం

నడిగూడెం : మండలంలోని సిరిపురం ప్రాథమిక పాఠశాలలో వంట గది నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన డాక్టర్ జంపాల శ్రీనివాస్ శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నన్నపురాజు ప్రవీణకు ఐదు వేల రూపాయల విరాళం అందజేశారు. దాతలు ముందుకొచ్చి పాఠశాల అభివృద్ధికి సహకరించాలని హెచ్‌ఎం కోరారు.